


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 177 | మంగళవారం 10 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 171 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 TUESDAY MARCH 2026 PAGES : 8 Rs :2-00

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్.. తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు ఇచ్చిన మరో కీలక హామీని నెరవేర్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి రిటైనింగ్ వాల్ (వరద రక్షణ గోడ) నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టడం గమనార్హం.ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నది కుడి వైపున 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు ఈ గోడను నిర్మించనున్నారు. సాధారణ గోడలా కాకుండా భూమిలోకి 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, ఆధునిక పైల్-రాఫ్ట్ సాంకేతికతతో దీన్ని నిర్మిస్తారు. భవిష్యత్తులో 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా, భూకంపాలు సంభవించినా తట్టుకునేలా దీన్ని డిజైన్ చేశారు.ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ సహా పలు లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 50 వేల మంది ప్రజల వరద కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి. అంతేకాకుండా అమరావతిలోని కొన్ని ప్రాంతాలకు, జాతీయ రహదారి 65కు కూడా ఈ గోడ రక్షణగా నిలుస్తుంది.ఈ కార్యక్రమాలతో పాటు మంత్రి లోకేశ్ నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కూడా ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు: ప్రభుత్వానికి కవిత వార్నింగ్



ఖమ్మం : జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు."నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు.గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

**వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించిన కవిత**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖమ్మం నగరం జెడ్పీ కూడలిలో ఆందోళనకు చేపట్టారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని అన్నారు.ప్రభుత్వం ఇప్పటి వరకు బాధితులకు మద్దతుగా లేదని మండిపడ్డారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందడం లేదని విమర్శించారు.అనంతరం కార్యకర్తలు, బాధితులతో కలిసి జెడ్పీ కూడలిలో ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జెడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీనితో రోడ్డుపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు జోక్యం చేసుకుని, సర్ది చెప్పడంతో కవిత నిరసన విరమించారు.

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్ ఎద్దేవా



హైదరాబాద్: 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు."నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్:కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు.బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు.రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు.ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు. అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు .కేవలం గచ్చిబౌలి మాత్రమే కాకుండా, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియాలను కూడా ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్... ఎందుకంటే..!



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడిం చారు. సోమవారం నాడు రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక ప్రకటన చేశారు.శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది.దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీతో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా విపక్షాలు ఇలాగే సభ నుంచి వాకౌట్ చేశాయని ఆయన గుర్తుచేశారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నడ్డా ధ్వజమెత్తారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సైబర్ క్రైమ్ ఎస్సైలు




హైదరాబాద్:ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు ఎస్సైలు ఏసీబీకి అడ్డంగా దొరికిపోయారు. ఒక కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు చిక్కారు.వివరాల్లోకి వెళితే... ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ విభాగంలో పనిచేస్తున్న ఎస్ఐ బాబునాయక్, ఎస్ఐ ప్రమోద్ ఒక కేసు విషయంలో నిందితుడిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు, నోటీసులు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేసేందుకు లక్ష రూపాయలను లంచంగా డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించడంతో వారు పక్కా ప్లాన్ వేశారు.ఫిర్యాదుదారు నుంచి ఆ లక్ష రూపాయల నగదును ఎస్ఐలు తీసుకుంటుండగా, మాటు వేసిన ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎల్బీనగర్ సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ బృందాలు విస్తృతంగా సోదాలు నిర్వహించాయి.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఇద్దరు విలన్ల మధ్య అంతిమ యుద్ధం

చరిత్ర చూస్తే ఇరాన్‌లో ఖమేనీ అస్తిత్వానికి ఏర్పాట్లు చేసిందే అమెరికా. అమెరికాతో దోబూచులాడబట్టే ఖమేనీ ఎదిగాడు! డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్ మీద గార్డియన్, బీబీసీ చేసిన రీసెర్చ్ మేరకు-- మిలిటరీ తిరుగుబాటు మళ్లీ జరగకుండా అమెరికాతో ఖమేనీ నిగూఢ ఒప్పందం చేసుకున్నాడు, ఆ మేరకు 1979లో ఇరాన్‌కు తిరిగి వచ్చి నాయకుడు కాగగాడు. ఇవి గ్లోబల్ పాటిక్స్. ఇవి మన దేశ రాజకీయాల కంటే అసహ్యంగాను ఆశ్చర్యకరంగానూ ఉంటాయి.ఇజ్రాయెల్ శత్రువైన హమాస్‌కు స్థావరాన్ని ఇచ్చి, రక్షణ క్పంచిన దేశం ఖతార్. ఇప్పుడు ఇదే ఖతార్‌పై ఇజ్రాయెల్ ఆజన్మశత్రువు ఇరాన్ దాడి చేసిం. ఇజ్రాయెల్‌కు యుద్ధ భాగస్వామి అయిన అమెరికా అదే ఇజ్రాయెల్ శత్రుదేశమైన ఖతార్‌లో తన ఎయిర్ బేస్ పెట్టుకుం. ఇప్పుడు దాని మీద ఇరాన్ దాడి చేసింది. ఇవన్నీ గ్లోబల్ పెత్తనం కోసం రకరకాలుగా ఏర్పడే సమీకరణాలు.దీన్ని గ్లోబల్ పాటిక్స్‌లో భాగంగా కాక ముస్లింల మీద దాడిగా చూసేవాళ్ళు గమనించాల్సింది ఏమిటంటే, అమెరికా--ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ జరిపిన దాడులన్నీ ముస్లిం దేశాలైన ఖతార్, బహ్రెయిన్, దుబాయ్‌లపైనే! 1965లో ఖమేనీ ఇరాక్‌లో తల దాచుకుంటే అక్కడి నుంచి వెళ్ళగొట్టింది ఇంకో అమెరికా వ్యతిరేక ముస్లిం నాయకుడు సద్దాం హుస్సేన్. సద్దాం హుస్సేన్ తరిమేస్తే ఖమేనీ తలదాచుకున్న దేశం ఫ్రాన్స్. అలా ఒక సెక్యులర్ దేశం మాత్రమే ఖమేనీకి గూడు క్పంచింది. ఖమేనీకి బతకడానికి సెక్యులర్ దేశం కావా, పాలించడానికి మాత్రం మత ఛాందసదేశం కావాలి.అలానే గమనిస్తే-- ప్రపంచంలో ముస్లింలు అధికంగా వలస వెళ్ళిన దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండూ అమెరికా మిత్ర దేశాలే. ఎంత ద్వేషించినా ముస్లిం దేశాల నుంచి వలసపోయే వాళ్ళు సౌదీ, యూఏఈ తర్వాత ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికానే. ప్రపంచంలో, ఒకపక్క ద్వేషిస్తూనే మరోపక్క అక్కడే సెటిల్ అవ్వాలని కలలు కనే దేశం ఏదన్నా ఉంటే అది అమెరికానే!?ఈ ప్రపంచ పెత్తందారీ రాజకీయాలలో ఖమేనీని బపశువు అనుకోవటం సరికాదు. ఈ రాజకీయాలలో అతనూ ఒక ప్రధాన పాత్ర పోషించినవాడే. కుర్దులో సున్నీ ముస్లింల స్వయంప్రతిపత్తి కోసం జరిగిన తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవాడు ఖమేనీ. సెప్టెంబర్ 16, 2022న ఇరవై రెండేళ్ళ ఒక అమ్మాయిని కేవలం హిజాబ్ సరిగా వేసుకోలేదన్న కారణంగా చంపించినవాడు. పూర్తి షరియా 'లా' రూపొంంచి మహిళల స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిన ఘనుడు. 'జాన్, జిందగీ, ఆజాదీ' నినాదాలతో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చూసి విఫలమైనవాడు. ఒక్క సంవత్సరంలోనే ఈ తిరుగుబాటుకు సంబంధించి ఎన్నో కిడ్నాప్‌లు, అరెస్టులు, చిత్రహింసలు, హత్యలు చేయించాడు. గాజా యుద్ధంలో 75 వేల మంని చంపడానికి ఇజ్రాయెల్‌కు రెండేళ్ళు పట్టిం. కానీ ఇరాన్ ఒక్క ఏడాదిలోనే స్వంత ప్రజలను 50 వేల మంని చంపింది. అలాగని అక్కడ ఖమేనీని దేవుడిలా కొచేవాళ్ళు లేరని కాదు. ఎంత నియంతృత్వ పాలనలో అయినా ఆ నియంతను ఆరాధించే ప్రజలు ఉండనే ఉంటారు. హిట్లర్‌ను ఆరాధించిన ప్రజలూ అప్పట్లో లక్షల్లో ఉన్నారు. ఇదీ అంతే!ఇక అమెరికా విషయానికి వస్తే-- ఇరాన్ ప్రజలు ఖమేనీ నిరంకుశ పాలనలో ఎన్నో అగచాట్లు పడుతున్నారన్నది ఒక కారణంగాను; ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయన్నది రెండో కారణంగాను చూపించి ఇజ్రాయెల్‌తో కసి ఇరాన్‌పై ఈ దాడి చేసిం. ఇరాన్ ప్రజల మీద అమెరికాకు ఎందుకంత గొప్ప ప్రేమ? ఒకప్పుడు 'మోస్ట్ వాంటెడ్'గా అమెరికా డిక్లేర్ చేసిన ×ూ×ూ టెర్రరిస్ట్ అహ్మద్ ఆల్ షరా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరియా కూడా నిరంకుశ పాలనలోనే ఉం. అయితే ఈ నియంతను ట్రంప్ నిస్సిగ్గుగా 'బ్యూటిఫుల్ మేన్' అని అభివర్ణించి సిరియాపై ప్రేమ కురిపిస్తున్నాడు. ఛాందసవాద ముస్లిం నియంత పాలనలో ఉన్న సౌదీ అరేబియాతోనూ అమెరికా అచ్చిక బుచ్చికలాడుతుం. కాబట్టి అమెరికా ఈ సందర్భంగా ఇరాన్ దేశ ప్రజల ఆకాంక్షలను గమనించి వారిని ఉద్ధరించడానికి ఇదంతా చేస్తున్నదని అనుకోవడానికి ఏమీ లేదు. ఇదో సాకు మాత్రమే. ఇక ఇరాన్ చేతిలో న్యూక్లియర్ బాంబు ఉందన్న మరో కారణం. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద మాత్రమే ఉండా, ఇంక వేరే ఏ దేశం దగ్గర ఉండొద్దూ అనేది ఏ రకమైన న్యాయ సూత్రమో తెలీదు. ఇలాంటి ప్రశ్నలను ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు ఏవీ అడగవు. అణ్వాయుధాలే ఆందోళన అయితే-- రష్యా, నార్త్ కొరియా, ఇండియాలపై కూడా దాడి చేయాలిగా!అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ యుద్ధాన్ని ప్రపంచ ఉద్ధరణ కోసం చేస్తున్నట్టు చెప్పుకోవడంలో ఆత్మవంచన ఏమీ లేదు, కేవలం పరవంచన మాత్రమే ఉం. ఇంతవరకు నియంతలు అన్న ఆరోపణతో అమెరికా ఆయా దేశ నాయకులను చంపేసిన తర్వాత అక్కడ ఎక్కడా స్థిరత్వం ఉన్న ప్రభుత్వం రాలేదు. కుక్కను చంపే ముందు దానిపై పిచ్చి అన్న ముద్ర వేయాలనే సూత్రాన్ని అమెరికా నిర్మొహమాటంగా పాటిస్తుం.ఈ ప్రపంచ రాజకీయాలలో ఒకరికి ఒకరు మిత్రులే! ఒకరికి ఒకరు శత్రువులే! ప్రజలు ఈ సామ్రాజ్యవాద, మత విస్తరణవాద రాజకీయాలను తమకు అనుకూలంగా మలచుకొని అడుగు ముందుకేస్తూ వెళ్ళాలి. అంబేద్కర్ ఈ దేశంలో దళిత రాజకీయాలు పరిచయం చేసినప్పుడు, ఇవి ఒక రాజకీయ చర్చ అని కూడా గమనించని ఈ దేశ నాయకుల మీదా, పార్టీల మీదా నమ్మకం పెట్టుకోకుండా బ్రిటిష్ వాళ్ళ దగ్గర తన ఎజెండాను చర్చకు పెట్టాకనే-- దళితులకు గాంధీ ఆలయ ప్రవేశం లాంటి రాజకీయ కార్యక్రమాలకు తావునిచ్చాడు. అంబేద్కర్‌కు బ్రిటీషర్ల మీద ఏ మాత్రం ప్రేమ లేదు. అంబేద్కర్ రాజకీయాలు ఒక దెయ్యానికీ ఇంకో దెయ్యానికీ మధ్యలో గొడవ పెట్టి లాభపడ్డాయి. ఇ రాజీపడటం కాదు. వ్యూహాత్మకంగా వ్యవహరించడం. ఎందుకంటే-- యుద్ధం ఎలాగూ దేనినీ పరిష్కరించలేదు. అలాగని ఎన్ని తరాలు పోరాటాలు చేసి, ఎన్ని యుగాల వరకు సమస్యలతో సంసారం చేయగలదు ఈ పౌర జీవితం!శత్రువును అనుకూలంగా ఉపయోగించుకోవడం, తర్వాత తగలబెట్టడం అమెరికా రాజకీయం. అలా అని ఆ శత్రువులూ అమాయకులు కాదు, వాళ్ళకు అమెరికా ఎత్తులు తెలియకా కాదు. యాసర్ అరాఫత్‌కు వ్యతిరేకంగా అమెరికా తనను పెంచి పోషించిందని హమాస్‌కూ తెలుసు. అలాగే, హమాస్ అమాయక బలి పశువు అసలే కాదు. ఇలాంటి రాజకీయాల్ని అమెరికా ఒక ఎత్తుగడగా కాక ఒక రాజీలానో, ఆత్మగౌరవ సమస్యలానో చూసి ఉంటే-- ఈ రోజు ఆ దేశం అగ్రరాజ్యం కాగలిగేది కాదు.ఇప్పుడు అమెరికా ఎత్తులు ఊహకందని స్థాయిలో ఉన్నాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే నినాదం వెనుక అమెరికాను ఆర్థికంగా, మిలిటరీపరంగా అత్యంత సెక్యూర్డ్ పొజిషన్‌లో ఉంచే ప్రయత్నం ఉం. రానురాను ఇ తీవ్రస్థాయికి చేరుతోం. ఆ హోదా ఏ మాత్రం కలినా అమెరికా స్వీకరించే పరిస్థితిలో లేదు. నైజీరియాలో క్రిస్టియన్‌లపై బోకో హరాం అనే రాడికల్ ఇస్లాం సంస్థ ఊచకోత జరుపుతుంటే ఇదే అమెరికా అక్కడి ప్రభుత్వ తటస్థ వైఖరిని గర్హించి, తానే ముందుపడి ఆ సంస్థ స్థావరాలపై బాంబులు వేసిం. ఇలాంటివి చూసినప్పుడు-- అమెరికా ప్రపంచానికి ఆపద్బాంధవుడు లాగా అనిపిస్తుం. కానీ

# రెవిన్యూ అధికారులు ఒక స్ఫూర్తితో పని చేయాలి

**ప్రతి నెల ఒక్కరోజు రెవిన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ అధికారుల తో రెవెన్యూ సేవల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుంది: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు**




రాయల్ జర్నలిజం (బాపట్ల),మార్చి 09 : ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా, పారదర్శకంగా స్ఫూర్తితో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం చీరాల పట్టణం లోని ప్రవేటు కళ్యాణ్ మండపం నందు జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డి ఆర్ ఓ.గంగధర్ గౌడ్,ఏ డి. శేషగిరి రావు, ఆర్ డి ఓ,చంద్రశేఖర్ నాయుడులతో కలసి రెవిన్యూ సేవల పై మండలతహశీల్దార్లు,సర్వేయర్లు, వి ఆర్ ఓ లు గ్రామ సర్వేయర్లు తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా పారదర్శకంగా సమయ స్ఫూర్తితో సమన్వయశీ తో పని చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వము అనుకుం టున్నానట్లు రెవిన్యూ లో పరిపాలన జరుగుతుందాన్న దాని పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్ డి ఓ,తహశీల్దార్లు,సర్వేయర్లు, వి ఆర్ ఓ ల తో రెవెన్యూ సేవల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తహశీల్దార్లు, వి ఆర్ ఓ లు మరియు సర్వేయర్లు గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు భూసంబంధిత సేవలు వేగంగా మరియు పారదర్శకంగా అందించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, పట్టాదారు పాసుబుక్స్, భూమి సర్వేలు, మ్యూటేషన్, వారసత్వ నమోదు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న భూ సంబంధిత పథకాలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశములో మండల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, వి ఆర్ ఓ లు గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.




# పేరు మార్పుల రాజకీయాలేనా... తూర్పు సత్రం భవనానికి న్యాయం ఎక్కడ?

**అనుమతులన్నీ ఉన్నా నిలిచిపోయిన అపరకర్మల భవన పనులు - అధికారపార్టీ నిర్లక్ష్యంపై కోన మండిపాటు**




రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 09 : కీర్తిశేషులు పేరం గరుడాచలం నాయుడు దాతృత్వంతో తూర్పు సత్రంలో నిర్మించబడుతున్న నూతన అపరకర్మల భవన సముదాయం పనులు నెలలుగా నిలిచిపోయిన తీరు అధికారపార్టీ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి తీవ్రంగా విమర్శించారు. అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా నిలిచిపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు.రాజకీయాలు మారినా ప్రభుత్వ యంత్రాంగం నిరంతర ప్రక్రియగా పనిచేయాల్సి ఉండగా, తూర్పు సత్రం నిర్మాణం విషయంలో మాత్రం పూర్తిస్థాయి నిర్లక్ష్యం ప్రదర్శించబడుతోందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే నిర్మాణ పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టకుండా, కేపీఆర్ సర్కిల్ పేరును మార్చే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు.పేరం గరుడాచలం నాయుడు పేరు మీద నిర్మిస్తున్న భవనాన్ని పూర్తి చేయడంలో చూపాల్సిన శ్రద్ధను అధికారపార్టీ ప్రదర్శించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇద్దరు మహానుభావుల పేర్లు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకోవడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. వారి కీర్తిని పెంచే విధంగా పనులు జరగాలని, ప్రజలను మభ్యపెట్టే చర్యలు ఉండకూడదని స్పష్టం చేశారు.గతంలో తూర్పు సత్రం అభివృద్ధి కోసం తటస్థులు, మేధావులు, ఔత్సాహికులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు కోన రఘుపతి గుర్తుచేశారు. అభివృద్ధి కోసం పలువురు దాతలు కూడా ముందుకు వచ్చినప్పటికీ, అధికార మార్పు తర్వాత ఆ కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయిందని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారపార్టీపై ఉందని సూచించారు.ఇప్పటివరకు పనులు చేసిన కాంట్రాక్టర్కు నిధులు చెల్లించారా లేదా అన్న అంశంపై స్పష్టత లేదని, నిర్మాణంలో గదుల వినియోగం అవసరాలకు అనుగుణంగా ఉందా లేదా అన్న విషయంపై కూడా సరైన పర్యవేక్షణ కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుతం నిర్మాణం గాలికి, ధూళికి వదిలేసినట్టుగా మారిపోయిందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలతో చర్చించి అందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసుకుని నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని కోన రఘుపతి డిమాండ్ చేశారు. మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.



# సముద్రపు మొక్కల సాగు యూనిట్‌ను సందర్శించిన సీఎస్ఎంసీఆర్ఐ డైరెక్టర్



రాయల్ జర్నలిజం (చినగంజాం), మార్చి 09:
మండలంలోని యేటిమొగ గ్రామంలో సముద్రపు మొక్కల సాగు యూనిట్‌ను సీఎస్ఎంసీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ అరూప్ ఘోష్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సముద్రపు మొక్కల పెంపకం రైతులతో మాట్లాడారు. సాగు విధానాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉత్పత్తి అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే చిన్నగంజాం మండలం యేటిమోగ గ్రామంలో ఎకో వేవ్ ఓషానిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ కొమ్మిరెడ్డి మాధవి వెంకటేశ్వర రెడ్డి నీ అభినందించారు. మహిళా పారిశ్రామికవేత్తగా సముద్రపు మొక్కల పెంపకం సాగులో ముందడుగు వేసిన ఆమెను ప్రశంసిస్తూ, త్వరలో చీరాల ఓడరేవు, కొత్త ఓడరేవు గ్రామంలో ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించబోతున్న సముద్రపు మొక్కల పెంపకం యూనిట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిష్యత్తులో ఈ సంస్థ మరిన్ని ప్రాంతాల్లో మరింత విస్తరించాలని సూచించారు. సముద్రపు మొక్కల సాగు ద్వారా మత్స్యకారులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం మరియు ఇతర మద్దతు అందించేందుకు మత్స్యశాఖ అధికారులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం చీరాల ఐటిసి గెస్ట్ హౌస్ లో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి సముద్రపు మొక్కల పెంపకం విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న పద్ధతిని, సాగు విధివిధానాలను కలెక్టర్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎస్ఎంసీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ అరూప్



ఘోష్ తో పాటు సీఎస్ఎంసీఆర్ఐ శాస్త్రవేత్త డాక్టర్ లక్కాకుల సతీష్, ఎకో వేవ్ ఓషానిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ కొమ్మిరెడ్డి మాధవి వెంకటేశ్వర రెడ్డి, బాపట్ల జిల్లా మత్స్యశాఖ జిల్లా అధికారి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎస్పీ కి సమస్యలు విన్నవించుకున్న 32 మంది అర్జిదారులు

## సత్వరం చర్యలు తీసుకొని భాదితులకు న్యాయం చేయాలి: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 09
పిజీఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలపై సత్వరం చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆ సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిజీఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించారు. బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి ఇతర పలు సమస్యలపై మొత్తం 32 అర్జీలు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పిజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమం దండి మార్చి 2.0



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 09
దేశ యువత భవిష్యత్తుకు ప్రతిబంధకంగా మారుతున్న మాదకద్రవ్యాల పట్ల చైతన్యం కలిగించే లక్ష్యంతో, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో "వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'దండి మార్చి 2.0' కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సోమవారం తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సంగ్రామ కాలంలో మహాత్మా గాంధీ దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు చేపట్టిన 'దండి మార్చి' తరహాలోనే, నేడు డ్రగ్స్ అనే మహమ్మారిని అరికట్టడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశాన్ని ముందుకు నడిపించే మహా శక్తి యువతని, ఆ యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసైతే దేశ భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పోలీస్ శాఖకు సహకరిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న 'దండి మార్చి 2.0' కార్యక్రమాన్ని విద్యార్థులు, యువత, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్నారు. 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకంతో వేలాది మంది విద్యార్థులతో నిర్వహించే ఈ భారీ ర్యాలీతో పాటు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞా కార్యక్రమం ప్రజల్లో గొప్ప స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవడం మనందరి బాధ్యతని, ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాలకు పోలీస్ శాఖ తరపున పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ఈగిల్ సెల్ సిబ్బంది, రోజు ఆర్గనైజేషన్ అధ్యక్షులు పొందుగుల ప్రసాద్, శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు, మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, ఎం. జాకబ్, ఆర్.టి.ఐ. ఉపాధ్యక్షులు పి. ప్రసాద్, పలువురు ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పరిపాలన తీసుకెళ్లాలన్నదే సీఎం ఉద్దేశ్యం: కలెక్టర్ వినోద్ కుమార్

## చీరాలలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 296 అర్జీలు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 09:
ప్రజల వద్దకు పరిపాలనను తీసుకువెళ్లాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిస్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయం నందు స్థానిక ఎమ్మెల్యే యం. మాలకొండయ్య, జాయింట్ కలెక్టర్ భావన, డి ఆర్ ఓ.జి.గంగధర్ గౌడ్ తో కలసి నిర్వహించిన పి జి ఆర్ ఎస్ లో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్పే సమస్యలను వింటూ వారి నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్దకు పరిపాలనను తీసుకువెళ్లాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగానే సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయము నందు అన్ని శాఖల జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు జిల్లాలోని దూర ప్రాంతాల మండలాల కు చెందిన అర్జీదారులు సమస్యల అర్జీలను అందజేయుటకు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఒక పై ప్రతి సోమవారం ఒకొక్క రెవిన్యూ డివిజన్ కేంద్రంలోను, నియోజకవర్గాల కేంద్రం నందు మరియు సమస్యలు ఎక్కువుగా ఉన్న మండలంలో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక నిర్వహించి అర్జీదారుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదికకు 296 వివిధ రకాల సమస్యల అర్జీలు రావడం జరిగిందని వీటిని అన్నిటిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి పరిశీలించి ఒక నెల లోగా పరిష్కారం చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలంలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ సేవలకు సంబంధించి మీ గ్రామ పరిధిలో ఉన్న సచివాలయంలో చలానా చెల్లించి రెవెన్యూ సమస్యలకు సంబంధించి పరిష్కారం చేసుకోవచ్చునని ప్రజలకు సూచించారు. గతంలో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక (పి జి ఆర్ ఎస్) అర్జీదారుల అందజేసిన సమస్యలు అర్జీలను 24 గంటలలో ను మరియు 48 గంటలలో పరిష్కరం చేయవలసిన అర్జీలను పరిష్కరం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చీరాల రెడ్‌క్రాస్ భవనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. తదనంతరం డివిజన్ పరిధిలో రెవెన్యూ సేవలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లవన్న, చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, జిల్లా కలెక్టరేట్ ఏఓ మల్లికార్జునరావు, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విమల, డియం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, సిపిఓఏ ఎస్.రాజు, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్, గృహ నిర్మాణ సంస్థ పిడిలు విజయలక్ష్మి, సింగయ్య, పాల్, రాధమాదవి, వెంకటేశ్వరరావు, మార్క్ ఫేడ్ డియం కరుణశ్రీ, డిసిహెచ్ ఎస్. పద్మావతి, డిటి సి. పరందామరెడ్డి, జియండిఐ సి. రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిపిఓ యల్. ప్రభాకర్ రావ్, డిఈఓ శ్రీనివాస్, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీల, అబ్బులు, డియల్డిఓ విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, తహశీల్దార్ గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జండర్ రిసోర్స్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



**రాయల్ జర్నలిజం (పిట్టలవానిపాలెం), మార్చి 09** మహిళా సాధికారత, జెండర్ సమానత్వం దిశగా పిట్టలవానిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన జండర్ రిసోర్స్ సెంటర్ ను సోమవారం స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జెండర్ రిసోర్స్ సెంటర్లు మహిళలకు రక్షణగా, వారి హక్కులపై అవగాహన కల్పించే లైట్ హౌస్ ల వంటివని అభివర్ణించారు. ప్రభుత్వం మహిళా పక్షపాతిగా ఉంటూ, వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారా లను అందిస్తుందని భరోసా ఇచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లో గొప్ప స్ఫూర్తిని నింపుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శేఖర్, ఏపిఎం రావినూతల చిన్నయ్య,మండల తెదేపా అధ్యక్షుడు మహమ్మద్ అప్జల్, పార్లమెంట్ అధికార ప్రతినిధి గ్లోరీ యానెట్ సౌపాటి,స్థానిక మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టు టౌన్ సిఐగా బి. అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 09:
చీరాల టు టౌన్ సిఐగా బి. అశోక్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నెల్లూరు సిసిఎస్ సిఐగా ఉంటూ బదిలీపై చీరాలకు వచ్చారు. ఇప్పటివరకు చీరాల టూ టౌన్ సిఐగా ఉన్న నాగభూషణంని విఆర్ కు పంపారు. కాగా తన పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటానని, అసాంఘిక కార్యకలాపాలను అణిచి వేస్తానని సీఐ చెప్పారు. కొత్త సీఐ అశోక్ కుమార్ కు ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది స్వాగతం పలికారు.

# వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు ప్రింటర్ విరాళం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 09:
ఇండియన్ క్లాస్ వ్యవస్థాపకుడు బండారు ప్రసన్న కుమార్ వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు ఒక ప్రింటర్‌ను సోమవారం విరాళంగా అందించారు. ఈ ప్రింటర్ పోలీస్ స్టేషన్‌లో రోజువారీ కార్యాలయ పనులు, పత్రాల ముద్రణకు ఉపయోగపడనుంది. ఈ సహాయానికి పోలీస్ అధికారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక సేవా భావాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ఇండియన్ క్లాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్మశాన సమస్యపై తహసీల్దార్‌కు వినతి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 09:
మండలంలోని పందిళ్ళపల్లి గ్రామ పంచాయతీ రెండవ సచివాలయం నందలి హిందూ స్మశానం వాటికను ఆక్రమించి నిర్మాణాలు చేయుచున్నారని, వాటిని వెంటనే ఆపవలసినదిగా బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సేనాధిపతులతో కలసి తహసిల్దార్ గీతారాణికి, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రికి సోమవారం వినతిపత్రం అందజేశారు. స్మశానం కొలతలు వేసి హద్దులు నిర్ణయించవలసినదిగా తహసీల్దార్‌ను కోరగా ఆమె వెంటనే స్పందించి కొలతలు వేసి హద్దురాళ్ళు వేయవలసిందిగా సర్వేయర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు, కోశాధికారి చింతా రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూసం శ్రీనివాసరావు,యూత్ ప్రెసిడెంట్ పిచ్చుక భార్గవరాం, సెక్రటరీ దోగుపర్తి రాజేష్, పందిళ్ళపల్లి గ్రామ సేనాధిపతులు బండ్ల బసవయ్య, ఉమ్మిటి తాతాచార్యులు, కోనంకి విష్ణువర్ధన్, పేర్నేటి శ్రీనివాసరావు, పృధివి అరుణబాబు, బండ్ల సుబ్రహ్మణ్యం, పృధివి మురళి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి: కలెక్టర్‌కు గ్రామస్తులు విజ్ఞప్తి




రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 09:
వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రయాణికుల రక్షణ పై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్‌కు వేటపాలెం మండల గ్రామస్తులు సోమవారం విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల కేంద్రమైన వేటపాలెం రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి స్టేషన్ ప్రాంగణం నుండి సుమారు 150 మీటర్ల దూరంలో ఉంది. దీనివల్ల గత 25 ఏళ్లుగా ప్రయాణికులు వర్ణనాతీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి చాలా దూరంగా ఉండటం వల్ల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్ధులు, వికలాంగులు రైలు వచ్చే సమయానికి ప్లాట్‌ఫారమ్ మారడం సాధ్యపడటం లేదని, బ్రిడ్జి దూరంగా ఉండటంతో సమయం లేక ప్రయాణికులు గత్యంతరం లేక పట్టాలు దాటుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం దీనివల్ల ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. ఈ సమస్యపై గతంలో చాలాసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు అర్జీలు ఇస్తున్నప్పటికీ ఎటువంటి పురోగతి లేదు. కావున ప్రయాణికుల భద్రతను సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్టేషన్ మధ్యలో అందరికీ అందుబాటులో ఉండేలా ఒక నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించేలా రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వేటపాలెం మండల ప్రజల తరపున కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దోగిపర్తి బాలకృష్ణ, జాగాబత్తుని పోతురాజు, కీర్తి పూర్ణ, చుండూరి నాగాంజనేయులు, పాలెం మస్తాన్, పేరిశెట్ల చంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలతో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## ఎంఈఓ శ్రీనివాసరావు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 09:విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలని మండల విద్యా శాఖాధికారి కౌతరపు శ్రీనివాసరావు తెలియజేశారు. విజ్ఞాన శాస్త్ర వారోత్సవాల (సైన్స్ వీక్ సెలబ్రేషన్స్) సందర్భంగా వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల స్థాయిలో వివిధ సృజనాత్మక పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ



సందర్భంగా మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సైన్స్ సంబంధిత పోస్టర్ ప్రజెంటేషన్, సెమినార్, ఫ్యాన్సీ డ్రెస్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు యదార్థాలను తెలుసుకోవడం, గుర్తుంచుకోవడంకు మాత్రమే పరిమితం కాకుండా, తెలిసికొన్న విషయాల గురించి ప్రశ్నించడం, తర్కం చేయడం, అన్వేషించడం చేయాలి. నిరూపణలు, నూతన ఆవిష్కరణలు చేసి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. పోస్టర్ ప్రదర్శనలో దేశాయిపేట విద్యార్థిని జె. మేరీ, గరల్స్ హైస్కూల్ విద్యార్థిని వై. లాస్య ప్రియ, నిత్యజీవితంలో సైన్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించగా దేశాయిపేట విద్యార్థిని పి. బిందుప్రియ గాయత్రి, పందిళ్ళపల్లి విద్యార్థి పి. షణ్ముఖేశ్వర్, ఫాన్సీ డ్రెస్ పోటీలలో గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని జి. నవ్య జ్యోతి, కొనిజేటి చేనేతపురి విద్యార్థిని మౌనిక వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచుకున్నారు. క్విజ్ పోటీలలో పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు ఇ. లాస్యశ్రీ, కె. కోమలి, పి. మోనిస్ ప్రథమ స్థానం గెలుచుకున్నారు. వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా కాల్వ సోమశేఖర్, ఏ.వి. సుబ్బారావు, బి. రాజ నాగేశ్వరరావు, బి. నీలిమ, ఎస్. జె. శ్రీనివాసరావు వ్యవహరించారు. వివిధ పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు మంగళవారం బాపట్లలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు హాజరు కావలసిందిగా మండల సైన్సు ఆఫీసర్ కోన షణ్ముఖి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, కె. సరళాదేవి, ఎన్. రాంబాబు, ఎం. గురుమణి పాల్గొన్నారు.

# వినూత్నంగా స్వాగతం పలికి అభిమానాన్ని చాటుకున్న యువతి

రాయల్ జర్నలిజం (అద్దంకి) మార్చి 9 :
అద్దంకి: అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 9 వేల సైకిళ్లను దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం బొమ్మనంపాడు, శంకరప్పాడు, ధర్మవరం ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 364 మంది విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి సోమవారం నాడు సైకిళ్లను అందజేశారు. బొమ్మనంపాడులో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ సైడ్ కాలువలను మంత్రి ప్రారంభించారు. రూ.35 లక్షలతో బొమ్మనంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటింటికీ రక్షిత తాగునీటి పథకాన్ని ప్రజలకు అంకితం చేశారు. ధర్మవరంలో రూ.30 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజ్ కాలువలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. బొమ్మనంపాడులో విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.... త్వరలోనే రూ.6 కోట్లతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు, తారురోడ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో పదో తరగతి విద్యార్థులు అందరికీ సైకిళ్లను అందిస్తామన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి అందరికీ మంచి పేరు తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. అద్దంకిలో జరుగుతున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకున్న ఒంగోలుకు చెందిన దాతలు ఇచ్చిన రూ.12 లక్షలతో ముందుగా 8 పాఠశాలల్లో రక్షిత తాగునీటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దాతలు సహకరిస్తే ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాజకీయాలకు తావు లేకుండా పాఠశాలల్లో చదువుకునే వాతావరణం ఉండాలన్నదే మంత్రి నారా లోకేష్ ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి వివరించారు. అందుకు అనుగుణంగానే విద్యార్థులకు ఎటువంటి గుర్తులూ లేని పుస్తకాలు, బుక్స్, యూనిఫాంలు సకాలంలో ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పాఠశాలల్లో 16,300 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే ఏప్రిల్ నెలాఖరు లోపు అద్దంకిలో మిగిలిన ఉన్నత పాఠశాలల విద్యార్థులు అందరికీ అవసరమైన రెండు వేలకు పైగా సైకిళ్లను అందిస్తామన్నారు. మంచి పనులు చేస్తుంటే ప్రజలూ సహకరిస్తారన్న మంత్రి గొట్టిపాటి., విద్యార్థులకు సైకిళ్లను




ఉచితంగా అందించడంలో చీ=జుణజాుా, ూజు×ూ జుఅవతీస్త్రఎ ×అసఱఖు ూఱఎ్ఱవస, ూంంఱర్ చీ+ూ వంటి ఎన్నో సంస్థలు, ఎందరో దాతలు చేయూత అందించారన్నారు.

**పీఎం సూర్యఘర్ తో 25 ఏళ్లు కరెంట్ బిల్లు ఆదా....**

పీఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ఒక్కొక్కరికీ రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ద్వారా ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చున్నారు. వెనుకబడిన వర్గాలకు మరో రూ.20 వేలు అదనపు సబ్సిడీ ఉంటుందని, ఎస్సీ, ఎస్టీలకు అయితే ప్రభుత్వమే పూర్తి ఉచితం సోలార్ పథకం అమలు చేస్తుందన్నారు. సోలార్ విద్యుత్ వ్యవస్థ ద్వారా మనం వినియోగించుకునే విద్యుత్ ను మనమే తయారు చేసుకోవచ్చని వివరించారు. ఒక్కసారి ఇంటికి సోలార్ ప్యానల్స్ బిగిస్తే 25 సంవత్సరాల వరకు కరెంట్ బిల్లును ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల గ్రామంలో విద్యుత్ లైన్లు వేయలేని ప్రాంతాంలో 611 గిరిజన కుటుంబాలకు సోలార్ ప్యానెల్స్, బ్యాటరీ స్టోరేజ్ ద్వారా ఉచితంగానే విద్యుత్ అందించామన్నారు. సోలార్ విద్యుత్ వ్యవస్థతో అందరికీ లాభదాయకమని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, పలువురు పాల్గొన్నారు.

# దర్శి ప్రాంత ప్రజలకు, క్రీడాభిమానులకు తీపికబురు



ాయల్ జర్నలిజం (దర్శి) మార్చి 9 : దర్శి పట్టణం, శివరాజ్ నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియం ని ఇటీవల జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగినది. ఆరోజు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ త్వరలో ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ వారితో సంప్రదించి రాష్ట్ర స్థాయి లో దర్శి క్రికెట్ స్టేడియం నకు గుర్తింపు తీసుకు వస్తానని హామీ ఇవ్వటం జరిగినది.హామీలో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ మేనేజర్ శివకుమార్ దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు దర్శి క్రికెట్ స్టేడియంను సందర్శించటం జరిగినది. వారితో పాటు ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు వంశీ , మరియు జిల్లా ాజూా అధ్యక్షులు కారుసాల నాగేశ్వరరావు , వారి కమిటీ సభ్యులు బలరాం , దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్ , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నాణ్యత అత్యంత కీలకం : కలెక్టర్ పి. రాజబాబు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 9 : ‘ మీకోసం ‘ అర్జీల పరిష్కారంలో నాణ్యత అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ‘ మీకోసం ‘ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ డి. హిమవంశీ, జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, కళావతి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సకాలంలో పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లీనిక్ ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో మొత్తం 277 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈ పిల్లలు మీకు దేవుడిచ్చిన వరం



రాయల్ జర్నలిజం (మార్కాపురం) మార్చి 9 : ప్రకాశం జిల్లా కలెక్టర్ , అధ్యక్షతన 6 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగింది. కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన దంపతులు ఈరోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ప్రక్రియ స్వీకరించడం జరిగింది. వీరందరూ కుడా పొలిసు శాఖ, బ్యాంకు , సాఫ్ట్వేర్, మరియు బిజినెస్ రంగాల్లో స్థిరపడియున్నారు. జిల్లా కలెక్టర్ పేరెంట్స్ తో మాట్లాడుతూ ఈ పిల్లలు మీకు దేవుడు ఇచ్చిన వరం. ఈ పిల్లలను మీ కడుపున పుట్టిన బిడ్డలగా భావించి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులకు దత్తత ఆర్డర్స్ ను ఇవ్వడం జరిగింది. . ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి యం. నాగమణి జిల్లా బాలల సంరక్షణ అధికారి పి. దినేష్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ సభ్యురాలు డి. నీలిమ వంశి లత మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు....

# ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త ఎదగాలి...




రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 9 :
ప్రకాశం జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అనుగుణంగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనములో జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. వివిధ పథకాలకు, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాల వివరాలను ఎల్.డీ.ఎం. రమేష్ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దిశగా, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలని ఆయన సూచించారు. డిఆర్డిఏ, మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలలో ఘనమైన పురోగతి సాధించడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూపొందించిన ‘ స్వయం’ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలను పెంచడంపై దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విశ్వకర్మ పథకంలో కూడా లబ్ధిదారులకు రుణాలను సత్వరమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆర్థిక సమ్మిళితం, తలసరి ఆదాయం పెంపు వంటి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో రుణాలు మంజూరు చేయటంలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పలువురు లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలను ఈ కార్యక్రమంలో కలెక్టర్ అందించారు. డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ. నుంచి ఎల్.డి.వో. రోహిత్ అగర్వాల్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM

# ఏపీలో మహిళలకు చంద్రబాబు వరాలు.. ట్రిపుల్ బెడ్‌రూమ్‌లు, పింఛన్లు, 60 కిలోల రేషన్

అమరావతి :అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'స్వయం ఏపీ' ప్రారంభం అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను చంద్రబాబు నాయుడు పరిశీలించారు. మహిళా దినోత్సవం రోజున పలు కీలక ప్రకటనలు చేశారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు. అమరావతిలో పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళలకు వరాలు ప్రకటించారు. అలాగే సీఎం సమక్షంలో పలు సంస్థలతో మెప్మా (పట్టణ ప్రాంతాల పేదరిక నిర్మూలన సంస్థ), సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) పలు ఒప్పందాలు చేసుకున్నారు. అంతేకాదు డ్వాక్రా మహిళలకు మిల్లెట్ కార్టులు, ఎగ్ కార్టులు, ఫార్మ్ బజార్ వ్యాన్లను పంపిణీ చేశారు. 'ఏపీ పోలీస్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్' వెబ్‌సైట్‌ను, వ్యవసాయ యంత్రాల బ్యాంకును కూడా చంద్రబాబు ప్రారంభించారు. అంతేకాదు డ్వాక్రా మహిళల కోసం సూపర్ నారీ యాప్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టే వివిధ నిర్మాణాలకు సభాప్రాంగణం నుంచి సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకునిరూ.10,100 కోట్ల మెగా చెక్కును స్వయం సహాయక సంఘాలకు అందించారు.ఏపీలో మహిళలకు చట్టసభల్లో త్వరలోనే 33% రిజర్వేషన్ రాబోతోంది అన్నారు చంద్రబాబు. మహిళలు ఎమ్మెల్యేలుగా పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని.. ఏడాదిలో లక్షమందిని తయారు చేశామని, వచ్చే మహిళా దినోత్సవం నాటికి మరో ఐదు లక్షల మందిని తయారుచేస్తామని చెప్పుకొచ్చారు. 'అర్హులందరికీ అదనపు పింఛన్లు, డబుల్, త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు (ఇంట్లో ఐదారుగురు ఉంటే ట్రిపుల్





బెడ్రూమ్ ఇల్లు కట్టించి ఇస్తాం), ఇతర సంక్షేమ పథకాలతో పాటు 60 కిలోల వరకు రేషన్ బియ్యం అందిస్తాము. స్వయం ఏపీ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అవుతాను.. ప్రపంచవ్యాప్త మార్కెటింగ్ చేస్తాను. స్వయం ఏపీని గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యతు తీసుకుంటా' అన్నారు ముఖ్యమంత్రి.'రాష్ట్రంలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నాము.. ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేల చొప్పున అందించాము. అలాగే స్త్రీశక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నాము. ఇప్పటివరకు 50 కోట్ల మంది ఉచితంగా ప్రయాణం చేశారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. సిలిండర్ రేటు మార్కెట్‌టులో పెరిగినా ఆడబిడ్డలకు 3 సిలిండర్లు ఉచితంగానే అందిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా పీ4 ద్వారా మొత్తం 10 లక్షల బంగారు కుటుంబాలకు సంబంధించి లక్ష మంది మార్గదర్శుల ద్వారా సాయం అందిస్తున్నాము. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో రాజీపడం.. గత ప్రభుత్వ హయాంలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారు చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేలది లేదు.. వారికి అదే చివరి రోజు అవుతుంది. మహిళలు రుద్రమదేవిలా పోకిరీలు, రౌడీల తాట తీయాలి' అన్నారు చంద్రబాబు.

## గుండె, క్యాన్సర్ సహా అన్ని జబ్బులకి ఉచిత వైద్యం..



అమరావతి :టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ పేదలకు అండగా నిలుస్తోంది. దీర్ఘకాలిక వ్యాధులకు సహాయం అందిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో కొనసాగుతున్న ఈ ప్రాణదాన సేవలు మరింత విస్తరించి, మరెన్నో పేద కుటుంబాలకు వెలుగులు నింపేందుకు టిటిడి కృషి చేస్తోంది. ఈ మేరకు పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. దాతల సహకారంతో ఎస్వీ ప్రాణదాన ట్రస్టును విజయవంతంగా నిర్వహిస్తోంది టీటీడీ. ఈ ట్రస్ట్ పేదలకు వరంగా మారింది.తిరుపతిలోని స్విమ్స్ (శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆధ్వర్యంలోని టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ పేద వర్గాల ప్రాణాలకు వరంగా నిలుస్తోంది. 'రాయలసీమ జిల్లాలలో గుండె, మూత్రపిండాలు, క్యాన్సర్, న్యూరో సంబంధిత ప్రాణాంతక వ్యాధుల బారిన పడిన ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఖరీదైన వైద్య చికిత్సలను ఉచితంగా అందించాలనే దివ్యసంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ను 2001 అక్టోబర్ 01న ప్రారంభించారు. ఈ మహోన్నత సేవా కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానాలు ఆధ్వర్యంలో కొనసాగుతూ, పేద రోగులకు ప్రాణాధారంగా నిలుస్తోంది' అని టీటీడీ తెలిపింది.'ఈ ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ ద్వారా దీర్ఘకాలిక, నిర్దిష్ట వ్యాధుల చికిత్సతో పాటు వాటిపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా – దీర్ఘకాలిక మూత్రపిండాల వైఫల్యం, హీమోఫిలియా, థలసేమియా, క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధిత వ్యాధులు, అటాక్సియా, కొరియా, హెమిబాలిస్మస్, అఫాసియా వంటి న్యూరోలాజికల్ తదితర వ్యాధులతో బాధపడుతున్న పేద రోగులకు ఉపశమనం కలిగేలా ప్రణాళికాబద్ధ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పేద రోగులకు వైద్య ఖర్చులు, శస్త్రచికిత్సలు, కృత్రిమ అవయవాలు, ఇంప్లాంట్లు, బ్లడ్ బ్యాంక్ లాంటి వైద్య సేవలను ఎలాంటి వివక్ష లేకుండా అందిస్తున్నారు. పేద రోగులకు వైద్య సేవలు అందించేందుకు ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ నుండి వివిధ దశల్లో నిధులను పెంచుతూ వచ్చారు. 22.02.2003వ తేదీ నుండి నెలకు రూ. 15 లక్షలు, 30.04.2005 – రూ. 25 లక్షలు, 24.03.2006 – రూ. 30 లక్షలు, 30.01.2008 – రూ. 50 లక్షలు, 02.04.2014 – నెలకు రూ. 1 కోటి ఖర్చు చేస్తున్నారు' అని వివరించారు.'ఎస్వీ ప్రాణ దాణ ట్రస్ట్ కు ఇప్పటి వరకు 51,957 మంది దాతలు దాదాపు రూ. 520 కోట్లును విరాళాలను అందించారు. 2001, నవంబర్ నుండి 2026, ఫిబ్రవరి వరకు దాదాపు రూ. 158 కోట్ల ఖర్చుతో సుమారు 27,710 పైచిలుకు రోగులు ఈ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలను పొందారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న రోగులను ఎస్వీ ప్రాణదాన ఎంపిక కమిటీ పరిశీలించి ఉచిత చికిత్సకు ఎంపిక చేస్తుంది. కన్సల్టెంట్ వైద్యుడు ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు. ఆరోగ్య కార్డులు, అధికార రికార్డులు పరిశీలిస్తారు. చికిత్స ఖర్చు అంచనా వేసి ఆమోదం పొందిన తర్వాత వైద్య సేవలు అందిస్తారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వీసీ ద్వారా పంపిన కేసులను డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్ట్ పోర్టల్‌లో తనిఖీ చేసి నమోదు చేస్తారు. అత్యవసర కేసుల్లో తక్షణ ధృవీకరణతో చికిత్స అందిస్తారు' అన్నారు.'2007లో ప్రారంభమైన ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ రక్తదాన సేవలను విస్తృతంగా అమలు చేస్తోంది. ఉచిత రక్తం మరియు రక్త భాగాల పంపిణీ, స్వచ్ఛంద రక్తదాన ప్రోత్సాహం, అత్యవసర సేవలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, టిటిడి పరిధిలోని రక్తనిధుల ద్వారా సేకరించిన రక్తాన్ని పూర్తిగా ఉచితంగా అందించడం ఈ ట్రస్ట్ ప్రత్యేకత. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, ప్రమాద బాధితులు, గుండె శస్త్రచికిత్స రోగులు, థలసేమియా చిన్నారులు, అత్యవసర శస్త్రచికిత్స రోగులకు తక్షణ సహాయం అందిస్తూ అనేక ప్రాణాలను కాపాడుతోంది. ఒక యూనిట్ రక్తం – మూడు ప్రాణాలకు ఆశ అనే నినాదంతో యువతను రక్తదానానికి ప్రేరేపిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తిరుమలకు విచ్చేసే భక్తులు తమ దర్శన యాత్రను రక్తదానంతో మరింత పుణ్యమయంగా మార్చుకుంటున్నారు. టిటిడి పర్యవేక్షణలో నడిచే ఈ ట్రస్ట్ పూర్తిస్థాయి పారదర్శకతతో సేవలను అందిస్తోంది. రక్త సేకరణ, నిల్వ, పరీక్షలు, పంపిణీ ప్రక్రియల్లో జాతీయ వైద్య ప్రమాణాలను పాటిస్తోంది. ప్రాణ దానం అనేది పరమదానం. ఒకరి రక్తదానం మరొకరి జీవితాన్ని కాపాడగలదు, ఒకరి ఆర్థిక సహాయం మరొకరి ప్రాణాలకు ఆధారం అవుతుందనే సేవ దృక్పథంతో వైద్య సేవలను అందిస్తున్నారు' అని ప్రకటనలో తెలిపారు.


## 'ఏపీలో ఒక్కో మహిళకు రూ.లక్షా 98వేలు ఎప్పుడిస్తారు చంద్రబాబూ'.. రెండు పథకాలపై జగన్ ప్రశ్న




అమరావతి :అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఏపీ ప్రభుత్వం కొత్త డ్రామా ఆడుతోందన్నారు మాజీ సీఎం వైఎస్ జగన్. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలలో ఒక్కటిగా కూడా సరిగా అమలు చేయలేదని విమర్శించారు. ప్రధానంగా ఆడబిడ్డ నిధి, 50 ఏళ్ల వయస్సు దాటిన వారికి పింఛన్లు ఇస్తానన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి మహిళా సాధికారత అన్న పదం పలికే అర్హత కూడా లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల్లో, మూడు డ్రామాలంటూ ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో, పగటి వేషంతో ఎమ్మెల్యేలతో మరో డ్రామా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఆడింది ఇంకో డ్రామా అంటూ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఏవీ చేయకపోయినా.. అన్నీ చేసినట్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున పట్టపగలు ఇంకో డ్రామా మొదలు పెట్టారన్నారు. అసలు మహిళా సాధికారత అన్న పదం పలికే అర్హత ఉందా అంటూ ప్రశ్నించారు.'సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లో భాగంగా 19–59 మధ్య వయసున్న ప్రతి ఒక్క అక్కచెల్లెమ్మకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పారు. రాష్ట్రంలో 18 ఏళ్ల పైబడి, 60 ఏళ్ల లోపు ఉన్న మహిళలు ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం కోటి 80 లక్షల మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.1500 అంటే సంవత్సరానికి రూ.18 వేల చొప్పున ఒక్కో అక్కచెల్లెమ్మలకు మూడేళ్లలో రూ.54 వేల చొప్పున బాకీ పడ్డారు. ఆ డబ్బులు ఎప్పుడిస్తారు చంద్రబాబు గారూ?. మరో హామీ 50 ఏళ్లకే పింఛన్. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు 50 ఏళ్లు వయస్సు దాటిన వారికి నెలకు రూ.4వేలు చొప్పున ఒక్కొక్కరికి రూ.48 వేలు ఇవ్వాలి. మూడేళ్లలో రూ.1.44 లక్షలు బాకీ పడ్డారు. ఆ డబ్బులు ఎప్పుడిస్తారు? ' అంటూ ప్రశ్నించారు.'బడికి వెళ్లే ప్రతి పిల్ల వాడికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఎంత మంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం కింద ఇస్తామన్నారు. మొదటి ఏడాది పూర్తిగా ఎగనామం పెట్టారు. రాష్ట్రంలో యూడీఐఎస్‌ఈ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం 2023--24 నాటికి బడికి పోయే పిల్లలు 87,41,885 మంది ఉంటే రెండో ఏడాది 20 లక్షల మందికి ఎగరగొట్టారు. చివరకు 67.27 లక్షల మందికి మాత్రమే అది కూడా కొందరికి రూ.8 వేలు.. రూ.9 వేలు.. రూ.10 వేలు, మరి కొంత మందికి రూ.13 వేలు ఇచ్చారు. మరి వీళ్లందరికీ డబ్బులు ఎప్పుడిస్తారు? ఎగ్గొట్టిన మొదటి ఏడాది డబ్బులు ఎప్పుడిస్తారు?' మరో ప్రశ్న అడిగారు.'సూపర్ సిక్స్‌లో ఉచిత గ్యాస్ చిన్న హామీ. ఇక్కడా కూడా మోసాలే. రాష్ట్రంలో యాక్టివ్‌గా ఉన్న గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 1.59 కోట్లు. వీరికి ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. సిలిండర్ ధర రూ.855 చొప్పున మూడు సిలిండర్లకు ఏడాదికి రూ.3,990 కోట్లు కేటాయించాలి. మొదటి ఏడాది కేవలం రూ.786 కోట్లు, రెండో ఏడాది రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం బడ్జెట్‌లో రూ.2,199.99 కోట్లు కేటాయించారు. 2026--27లో బడ్జెట్‌లో ఈ పథకానికి పెట్టింది రూ.2,601 కోట్లు. అంటే మొత్తంగా రూ.6,143 కోట్లు బాకీ పడ్డారు. ఆ డబ్బులు ఎప్పుడు ఇస్తారు చంద్రబాబు గారూ?' అని ప్రశ్నించారు జగన్.'ఉచిత బస్సులో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లవచ్చని మహిళలకు హామీ ఇచ్చారు. కడప నుంచి వైజాగ్‌కు పోవచ్చు.. శ్రీకాకుళం వాళ్లు తిరుపతికి వచ్చి దర్శనం చేసుకోవచ్చు.. మధ్యలో కనకదుర్గమ్మను కూడా దర్శనం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఫ్రీ అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో 16 రకాల సర్వీసులుంటే.. కేవలం ఐదు సర్వీసులకు మాత్రమే పరిమితం చేశారు. ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ.3,200 కోట్లు ఖర్చు చేయాలి. మొదటి ఏడాది ఈ స్కీమ్ ఎగరగొట్టేశారు. రెండో ఏడాది ఆర్నెల్ల తర్వాత ఆగస్టులో అరకొరగా మొదలు పెట్టారు. చేసిన ఖర్చు రూ.1,040 కోట్లు. ఈ స్కీమ్ కోసం ఈ బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ.1,420 కోట్లు. అంటే మూడేళ్లలో రూ.9,600 కోట్లకు గాను రూ.2,460 కోట్లు కేటాయించారు. అంటే రూ.7,140 కోట్లు బాకీ పడ్డారు. ఆ డబ్బులు ఎప్పుడిస్తారు చంద్రబాబు గారూ?'అంటూ ప్రశ్నించారు.'సూపర్ సిక్స్‌లో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఇలా వంచనగా మార్చటం వల్ల ప్రతి ఒక్క కుటుంబాన్నీ, అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతను, మొత్తంగా మన రాష్ట్రంలో ఇంటింటి భవిష్యత్తును మీరు ఎంతగా దెబ్బతీశారో అర్థమవుతోందా?. ఇవేకాదు అక్కచెల్లెమ్మల పేరిట వాళ్లకు మంచి చేస్తూ ఏకంగా 31 లక్షల ఇళ్లపట్టాలిచ్చాం. అందులో 21 లక్షల ఇళ్లు మంజూరు చేయించాం. అందులో 10 లక్షల పైచిలుకు ఇళ్లు పూర్తి చేశాం. చంద్రబాబునాయుడు అక్కచెల్లెమ్మలకు ఇచ్చే ఇంటి స్థలాలకు సంబంధించి చేసిన ప్రామిస్ ఏంటి? పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తామనిమేనిఫెస్టోలో చెప్పారు. 3 బడ్జెట్లు అయిపోయాయి. ఈరోజుకు కూడా ఒక్క కుటుంబానికి ఒక్క పట్టా ఇవ్వలేదు. ఒక్క గజం కూడా స్థలం దీనికోసం కొనలేదు. ఉన్న ఇళ్లనిర్మాణాలను గాలికొదిలేశారు. మరి ఆ ఇళ్ల నిర్మాణాలను అక్కచెల్లెమ్మలకు ఎప్పుడు పూర్తి చేసి ఇస్తారు?' అంటూ ఆ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.'డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ. ఈ పథకానికి మూడు బడ్జెట్లలో అతీగతీ లేదు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ. 3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని చెప్పి.. పెంచడం కథ దేవుడెరుగు.. మామూలుగా ఇంతకు ముందు ఇస్తున్నట్టు ఇచ్చేది కూడా ఆగిపోయింది. మా హయాంలో కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాల కింద రూ.4,969 కోట్లు ఇచ్చాం. మీరు వచ్చి మూడు బడ్జెట్లు పెట్టారు. ఇప్పటికి ఒక్క పైసా కూడా సున్నా వడ్డీ కింద ఇవ్వలేదు. ఈ డబ్బులు ఎప్పుడు ఇస్తారు? వైయస్ఆర్ చేయూత పథకం ద్వారా 26,98,931 మంది అక్కచెల్లెమ్మలకు రూ.19,189 కోట్లు ఇచ్చాం. వైయస్ఆర్ ఆసరా కింద 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు రూ.25,570 కోట్లు ఇచ్చాం. వైయస్ఆర్ కాపు నేస్తం ద్వారా 3,58,613 మంది అక్కచెల్లెమ్మలకు రూ.2,029 కోట్లు ఇచ్చాం. వైయస్ఆర్ ఈబీసీ నేస్తం ద్వారా 4,95,269 మంది అక్కచెల్లెమ్మలకు మరో రూ.1876 కోట్లు ఇచ్చాం. నిజంగా స్త్రీ శక్తి ఎక్కడైనా లభించింది అంటే, వారి సాధికారత ఎక్కడైనా జరిగింది అంటే అది వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే అని గర్వంగా చెప్పగలుగుతాం. ఈ పథకాలన్నీ మీరు అధికారంలోకి వచ్చాక రద్దు చేశారు కదా.. మరి మీకు మహిళా సాధికారత గురించి మాట్లాడే అర్హత ఉందా?' అన్నారు.'మీ పాలనలో ఈబీసీ అక్కల్లెమ్మలకు ఈబీసీ నేస్తం అనే పథకమే లేదు. మీకు కాపుల్ని మభ్యపెట్టించి వారి ఓట్లు కొల్లగొట్టే ప్యాకేజీ పథకాలు బాగా తెలుసుగానీ, కాపు నేస్తంగా ఒక్క రూపాయి కూడా ఆ అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన చరిత్ర మీకు కానీ, మీకు మద్దతిస్తున్నవారికి కూడా లేదు. ఇలా ఇవ్వకపోవటం కూడా మీకున్న విజన్‌లో భాగమే అని నమ్మించగల ఎల్లో మీడియా మీ చేతిలో ఉంది కాబట్టి.. ఇదీ గొప్ప ఎంపవర్‌మెంట్ అని పత్రికల్లో రాయించటం, టీవీల్లో వేయించటమే ఇక మిగిలింది! అక్కచెల్లెమ్మల కాపురాల్లో చిచ్చుపెట్టేలా వీధికో బెల్టుషాపు, ఊరికో మద్యం షాపు, బారు తెరవటమే మీకు తెలిసిన మహిళా సాధికారత, అదే మీకు తెలిసిన మహిళా భద్రతా?. దిశ పోలీస్ స్టేషన్లను, దిశ యాప్ ను కూడా నిర్వీర్యం చేశారు. చివరికి రాష్ట్రాన్ని మీ ఎమ్మెల్యేలు, మీ మంత్రులు, మీ టీటీడీ ఛైర్మన్.. ఇలా ప్రతి ఒక్కరూ అత్యాచార ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించారు. పసి పిల్లల్ని, ఆడపిల్లల్ని, చివరికి ఉద్యోగాలు చేసుకుంటున్న మహిళల్ని కూడా.. మీరు, మీకు మద్దతిస్తున్న వాళ్లు పెంచి పోషిస్తున్న కామాంధులంతా ఎలా చిదిమేస్తున్నారో చూసి కూడా మీకు సిగ్గు అనిపించడం లేదా?'మా అయిదేళ్ల పాలనలో దాదాపు 90 శాతం అక్కచెల్లెమ్మల పేరిట డీబీటీ పథకాలే. మేం ఇచ్చిన ఇళ్ల స్థలాలన్నీ అక్కచెల్లెమ్మల పేరుమీదే! దేశ చరిత్రలో తొలిసారిగా.. మేం ఇచ్చిన వేల కొద్దీ నామినేటెడ్ పదవుల్లో 50 శాతం వాటా నేరుగా అక్కచెల్లెమ్మలకే! చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా ఎక్కువ మంది మహిళలకు ఎమ్మెల్సీలు, క్యాబినెట్ మంత్రులుగా అవకాశం ఇచ్చినది కూడా మా అయిదేళ్ల పాలనలోనే! ఇలా చేశాం కాబట్టే మా పాలన మహిళా సంక్షేమ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని గర్వంగా చెప్పుకోగలుగుతున్నాం. మన ఆడ బిడ్డలు, తమ కుటుంబాల చరిత్రనే కాకుండా.. ఈ దేశ చరిత్రనే మార్చేలా శక్తిమంతంగా ఎదిగేలా వారికి అండగా నిలిచాం. ఇప్పటి పరిస్థితి ఏమిటంటే.. మహిళాభ్యుదయానికి, మహిళా సాధికారతకు చంద్రబాబుగారి పాలన చీకటి కాలం. రాష్ట్రంలో నడుస్తున్నదంతా దుశ్శాసన పర్వం!' అంటూ ట్వీట్ చేశారు వైఎస్ జగన్.

## ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి అలర్ట్.. సర్వీస్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం, ఎంతంటే

అమరావతి :ఏపీ ప్రభుత్వం రేషన్ కార్డుకు సంబంధించిన వివిధ సేవలపై సర్వీస్ ఛార్జీలను పెంచింది. రేషన్ కార్డు దరఖాస్తు నుంచి అడ్రస్ మార్పు వరకు అన్నింటికీ ఛార్జీలు పెంచారు. గతంలో రూ.50లోపు ఉన్న సర్వీస్ ఛార్జీలు.. ఇప్పుడు రూ.200 వరకు పెరిగాయి. రేషన్‌కార్డులు ఉన్నవారు ఈ విషయం గమనించాలి. ఏపీ ప్రభుత్వం ఇటీవల స్మార్ట్ రేషన్ కార్డుల్ని పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమైన గమనిక.. రేషన్ కార్డు అప్లికేషన్ సర్వీస్ ఛార్జ్‌లు పెరిగాయి. రేషన్ కార్డు సేవా రుసుం (సర్వీస్ ఛార్జ్)లను పెంచారు. కొత్త రేషన్ కార్డు, డూప్లికేట్ రేషన్ కార్డు , రేషన్ కార్డులో సభ్యుల చేర్పు, తొలగింపు, వివరాల సవరణ, చిరునామా మార్పుతో పాటు రేషన్ కార్డు విభజన వంటి అన్ని సేవల దరఖాస్తు సేవా రుసుము పెరిగాయి. గతంలో రూ. 24/- సేవా రుసుం కలిగిన సేవలు రూ.100/- లకు పెంచారు. గతంలో రూ.48/- సేవా రుసుముగా గల రేషన్ కార్డు విభజన సేవ రూ.200/- లకు పెంచారు. మీసేవ, స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయం, సిటిజన్ పోర్టల్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వివిధ రకాల రేషన్ కార్డు సేవలు అందుబాటులో ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ రేషన్‌కార్డుల్ని పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఏపీ ప్రభుత్వం సర్వీస్ ఛార్జీలు పెంచుతూ తీసుకున్న తాజా నిర్ణయంతో కొత్త రేషన్ కార్డ్ దరఖాస్తు, డూప్లికేట్ కార్డు తీసుకోవడానికి, రేషన్ కార్డులో తప్పులు సరి చేసుకోవడానికి, కొత్త సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, అడ్రస్ మార్పు, రేషన్ కార్డును విభజించడం వంటి ఆయా సేవలకు సర్వీస్ ఛార్జీలకు అమలవుతాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ పంపిణీలో పారదర్శకత కోసం.. అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రక్షాళన చేసింది. కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డుల్ని ఉచితంగా పంపిణీ చేసింది. అలాగే గతంలో ఉన్న రేషన్ డోర్ డెలివరీ వ్యవస్థను రద్దు చేసి.. రేషన్ షాపుల దగ్గరకు



వెళ్లి ప్రజలు సరుకులు తీసుకునేలా పాత విధానాన్ని అమలు చేస్తోంది. అయితే వృద్ధులకు మాత్రం ఇంటి దగ్గరకు సరుకులు చేరవేస్తారు. ప్రతి నెలలో 15 రోజుల పాటూ రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయి. అలాగే ఉదయం, సాయంత్రం రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయి. ఏపీలో రేషన్ కార్డులు ఉన్నవారికి బియ్యంతో పాటుగా రాగులు, జొన్నలు గోధుమ పిండిని కూడా తక్కువ ధరకే అందిస్తున్నారు. గోధుమ పిండిని కిలో కేవలం రూ.20కే అందిస్తున్న సంగతి తెలిసిందే.

రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM

# Iran Oil Rig Stuck, Massive Fires Erupt!



The ongoing conflict between Iran and Israel has started to have massive repercussions and things are not looking good at the moment. On that note, something shocking has happened now as an oil rig has been stuck down.Videos circulating online show a massive fire engulfing the Aqdasiyeh oil depot in northeastern Tehran after reported Israeli airstrikes. The facility, located near the end of Arash Highway in the Sohank area, is a major fuel storage and distribution center supplying petroleum products across the Iranian capital.Footage captured by residents and drivers shows large explosions followed by towering flames and thick columns of smoke rising high above the complex. The blaze lit up the night sky over Tehran, with powerful shockwaves reportedly heard in nearby neighborhoods as the fire spread through fuel storage tanks.According to reports, Israeli strikes targeted several fuel storage facilities in and around Tehran as part of the escalating conflict between Israel and Iran. The attack marks one of the first instances in which major oil infrastructure in the Iranian capital has been directly hit during the ongoing hostilities.Authorities said the depot plays a critical role in storing and distributing fuel for the Tehran region, raising concerns that damage to the facility could disrupt domestic energy supply. Emergency crews were reportedly deployed to contain the fire and prevent it from spreading to other storage tanks within the complex.The strike has further intensified tensions in the Middle East, with analysts warning that attacks on energy infrastructure could trigger retaliatory actions and potentially impact regional oil markets.

# South Sita Kamal Haasan Writes To Trump: Why And What?


This already known that the United States administration has started to connect on heavily on the Indian authorities regarding oil purchase and more. Now, actor politician Kamal Haasan has strongly responded to comments surrounding India's purchase of Russian oil, asking Donald Trump to "mind his own business" and respect India's sovereignty.His remarks came after the United States announced a temporary 30 day waiver allowing Indian refineries to continue buying Russian oil amid global energy disruptions. In an open letter posted on the social media platform X, Kamal Haasan stressed that India is an independent nation and does not take orders from foreign powers.Addressing Trump directly, he wrote that the people of India belong to a free and sovereign country and no longer follow instructions from distant foreign shores. He added that mutual respect between sovereign nations is the foundation for lasting global peace.The controversy emerged after the US government granted a short term waiver permitting Indian companies to continue purchasing Russian energy. The move came at a time when global oil markets are facing uncertainty due to rising geopolitical tensions in West Asia and disruptions in supply routes.Meanwhile, the Indian government has also maintained that the country's energy policy is guided purely by national interest. Officials stated that India buys crude oil from wherever it is available at the most competitive and affordable price.They also highlighted that India has diversified its oil import sources in recent years to ensure stable supply and reduce dependence on any single region. Kamal Haasan's statement quickly gained attention online, triggering debate on foreign policy, energy security, and India's strategic independence in global markets.

# YouTuber Tried Suicide On Highway? What Happened?




Something extremely tragic has happened with regard to an Indian YouTuber as he allegedly tried to commit suicide while being on live stream. This incident has grabbed the attention on social media, and it has led to a lot of discussion and debate now.Popular Indian YouTuber and motovlogger Anurag Dobhal, widely known as UK07 Rider, met with a serious road accident while livestreaming on social media. The incident occurred on the Delhi–Meerut Expressway near Ghaziabad and quickly went viral across social media platforms.According to reports, Dobhal was driving his Toyota Fortuner at a very high speed of around 140 to 150 km per hour while broadcasting live on Instagram.During the livestream, more than 80,000 viewers were reportedly watching the session. Moments before the accident, he appeared emotional and referred to the drive as his "final drive."In the shocking footage circulating online, the vehicle can be seen losing control and crashing into the highway divider. The livestream abruptly ended immediately after the impact. Authorities and locals quickly rushed to the spot and shifted the injured YouTuber to a nearby hospital for treatment.Doctors confirmed that Dobhal sustained injuries and fractures but is currently stable and receiving medical care. Some reports also suggest that he had been going through personal and emotional stress in recent days, which may have contributed to the disturbing incident.Anurag Dobhal rose to fame through his YouTube motovlogging channel and gained further recognition after appearing in Bigg Boss 17.The accident has sparked widespread concern among his fans and also triggered discussions about road safety, mental health, and the dangers of livestreaming while driving.

# U.S. Attacks Iran: Most Serious Warning Comes Out!



The situation in the Middle East is turning in increasingly blatant every single day as things are taking strange twists and turns due to the ongoing warring situation. Tensions between the United States and Iran have sharply escalated, with Iranian leaders issuing strong warnings against former US President Donald Trump.Iranian officials have declared that they will not spare Trump and vowed to take revenge for recent military actions against their country. The latest threat comes after a series of US and Israeli airstrikes on Iran, which reportedly targeted major military installations and leadership positions.The attacks led to heavy casualties and the killing of Iran's Supreme Leader Ayatollah Ali Khamenei, triggering outrage across the country and intensifying the ongoing conflict in the Middle East. Following the strikes, senior Iranian leaders warned that those responsible would have to "pay the price." Ali Larijani, a senior security official, openly stated that Trump would face consequences for the attacks, signaling Tehran's intent to retaliate.Iran has already launched retaliatory missile and drone strikes on several US-linked targets in the Gulf region. The escalating military exchanges have raised fears of a wider regional war, with several countries calling for restraint and diplomatic intervention.Meanwhile, Donald Trump responded with equally strong rhetoric. He warned that if Iran continues its actions, the United States would launch even stronger attacks, saying Iran could be "hit very hard."As both sides exchange threats and military strikes, global leaders are increasingly concerned that the confrontation could spiral into a larger conflict, further destabilizing the already volatile Middle East region.

# Is Hyderabad A Better Location Than US?



The volume of the Indian population travelling to the United States has been sharply going up in the recent years. But considering the fact that the trend is likely to reverse, we are now looking at the possible destinations in India. A recent discussion has emerged over why many Non Resident Indians are increasingly choosing to work from Hyderabad instead of returning to their offices in the United States.The trend reflects changing priorities among the Telugu diaspora, especially those employed in the technology sector. Hyderabad has become a preferred destination for many NRIs due to its strong IT ecosystem and growing presence of global companies. Major multinational firms such as Amazon, Google and Microsoft operate large campuses in the city, creating abundant job opportunities and enabling professionals to continue working remotely while staying in India.The city's office leasing market has also been expanding steadily, highlighting its importance as a global technology hub. Another key factor is the improved infrastructure and lifestyle Hyderabad offers. Developments like the Outer Ring Road, expanding metro network and a highly rated international airport have made the city more accessible and convenient for professionals returning from abroad.These improvements have strengthened Hyderabad's reputation as one of India's most modern metropolitan cities. Cost of living and family comfort are also influencing decisions. Compared to the high expenses and demanding work culture in the US, many NRIs feel Hyderabad offers a better work life balance, access to domestic help, and proximity to family members.Additionally, the strong US dollar against the Indian rupee gives NRIs greater purchasing power, allowing them to invest in property or maintain a comfortable lifestyle while working remotely from India.

# How Much Money India Getting For Winning World Cup?




It is already on that the Indian cricket team made the entire country proud by winning the T20 World Cup last night. Now let us have a look at the financial incentives that could be following up with this victory at the T20 World Cup.India has won a huge cash reward after lifting the ICC Men's T20 World Cup 2026, along with the trophy and global recognition. The International Cricket Council announced a record prize pool for the tournament, reflecting the growing commercial value of T20 cricket.The champion team receives $3 million, which is roughly ?27.5 crore. This amount goes to the national cricket board and is typically shared among players, support staff, and the cricket administration according to internal policies.India secured this prize after defeating New Zealand national cricket team in the final of the tournament. The match was played at the Nare ndra Modi Stadium in Ahmedabad, where India delivered a dominant performance to clinch the title and create history in the T20 format.While the winners receive $3 million, the runner up team takes home $1.6 million, which is around ?14.6 crore. Even the teams that lost in the semifinals receive significant payouts of about $790,000 each, highlighting how the tournament rewards teams across different stages.Overall, the total prize pool for the 2026 T20 World Cup is estimated at $13.5 million (over ?120 crore), making it one of the richest editions of the tournament so far. The increased prize money reflects the growing popularity, broadcast value, and sponsorship revenue associated with international T20 cricket.With this victory, India not only lifted the prestigious trophy but also secured a massive financial reward, further strengthening the country's dominance in the shortest format of international cricket.

## H1B Fiasco: Will Trump Rules Be Reversed?

United States, president, Donald Trump has started to create every problematic situation for the Indian working community in the United States. The restrictions that he had imposed on the H1B visa is likely to affect the Indian workforce to the fullest.A new bill introduced in the United States Congress aims to reverse several strict immigration measures introduced during the Donald Trump administration, particularly those affecting the H 1B work visa program.The proposed legislation is being closely watched by Indian professionals, as they form the largest group of H 1B visa holders working in the US technology sector. During Trump's tenure, the H 1B visa system underwent major changes. One of the most controversial steps was the introduction of a $100,000 fee for new H 1B visa applications, which significantly increased the cost for American companies hiring foreign workers. The move was aimed at discouraging firms from hiring cheaper overseas talent and encouraging them to prioritize American workers.However, critics argue that the policy hurt the US technology industry and created uncertainty for skilled professionals from countries such as India. Since Indians receive a majority share of H 1B visas, the stricter rules triggered widespread concern among tech workers, students and IT companies.

# Telugu Man Fired In USA!




When people are travelling to the United States for better employment opportunities, their entire focus is expected to be on this particular aspect rather than anything else. But some unexpected activities committed by the Telugu population is landing them in trouble now.A controversy has erupted in the United States after an Indian tech employee posted a dance video filmed at the World War II Memorial, triggering widespread criticism on social media and leading to his dismissal.The employee, identified as Madhu Raju, was working with cybersecurity firm Palo Alto Networks. He reportedly recorded himself dancing at the World War II Memorial in Washington, D.C., a site dedicated to honoring the sacrifices of American soldiers during the Second World War.After the video was uploaded online, it quickly went viral and drew backlash from several users who felt that filming a dance video at a solemn war memorial was disrespectful. As the criticism intensified, the matter reached the company's attention.Responding swiftly to the controversy, Palo Alto Networks announced that the employee was no longer associated with the organization. The company's action came amid mounting online pressure and debate about appropriate behavior at historically significant locations.The incident also sparked a broader discussion on social media. Amid the debate, another user shared a separate experience from a job interview.According to his post, during an interview with a well known company, the HR representative asked about his native state. After he mentioned Tamil Nadu, he was reportedly told that the firm preferred candidates from Tamil Nadu or Kerala and was avoiding applicants from Andhra Pradesh due to concerns about interview malpractice among some Telugu candidates.

# Pakistani Legend Praises India After WC Win!




India became the most successful team in the history of T20 format by winning the T20 World Cup, three times. This was largely due to the excellent performance by the team in the World Cup final last night.It is not very common to see a former Pakistani cricketer openly praising India's cricket system, but that is exactly what happened after India's recent success at the ICC Men's T20 World Cup.Former Pakistan fast bowler Shoaib Akhtar surprised many fans with his strong appreciation of India's approach to team building and management. Speaking about India's victory, Akhtar said the triumph was not just about players but about the system working effectively.According to him, India's policy won, India's system won and India's merit won. He specifically praised head coach Gautam Gambhir for selecting players purely on merit rather than reputation or seniority.Akhtar also pointed out the bold transition the team management made by moving forward without senior stars like Rohit Sharma and Virat Kohli in the current setup. According to him, the willingness to take tough decisions for the future of the team played a key role in the title winning campaign.At the same time, he appreciated the respect shown toward senior players. Akhtar noted that during the celebrations, former captains came together, stood alongside the team and celebrated the victory collectively, reflecting unity within Indian cricket.His remarks quickly went viral on social media, with many fans saying it is rare to see a Pakistani cricket legend openly acknowledge India's cricket structure and decision making.

# Will US End War With Iran Due To Israel's Mistake?



It is already known that the United States is currently partnering with Israel in the war against Iran and this is starting to have some legal consequences. Middle East tensions have sharply escalated after Israeli airstrikes targeted major oil depots in Iran, triggering massive fires and drawing serious concern from the United States.According to international reports, Israeli forces struck several fuel storage facilities in and around Tehran. Explosions rocked the Iranian capital as huge flames and thick black smoke rose into the sky, with videos of the burning oil depots widely circulating online. The strikes reportedly hit multiple fuel storage sites and an oil transfer center, causing major fires and at least a few casualties.The attacks also led to severe environmental problems in the city. Residents reported toxic smoke filling the air, while authorities warned that the pollution could lead to dangerous acid rain and respiratory health risks. Large parts of Tehran were reportedly covered in thick smoke after the explosions at the fuel depots.However, the development has also created tension between Israel and the United States. Reports suggest Washington was surprised by the scale of the strikes and expressed concern that attacks on energy infrastructure could further escalate the conflict and destabilize the region. Subsequently, the United States is reportedly, considering the idea of stepping down from the war as well.The strikes are part of the ongoing conflict involving Israel, the United States and Iran, which has already triggered missile and drone retaliation across the Middle East. Analysts warn that continued attacks on oil infrastructure could impact global energy markets and push crude oil prices higher in the coming days.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665




Dolby ATMOS




# విషాదం దిగమింగి బరిలో ఇషాన్, ఫైనల్ వేళ సోదరి మరణంతో - మద్దతుగా నిలిచిన హార్దిక్..!




టీ20 ప్రపంచ కప్ లో భారత్ విశ్వ విజేతగా నిలిచింది. ప్రతీ ఆటగాడు ప్రాణం పెట్టి దేశం కోసం ఆడారు. ప్రతీ విభాగంలో ఏకపక్షంగా కివీస్ పైన విజయం సాధించారు. ఈ సంతోషం వెనుక విషాద ఘటనలు ఉన్నాయి. ప్రపంచ కప్ లో భారత్ విజయాల వెనుక ఇషాన్ కిషన్ వీరోచిత బ్యాటింగ్ ఒక కారణం. అభిషేక్ విఫలమైన సమయంలో సంజూకు మద్దతుగా నిలిచి మంచి స్కోరు సాధనంలో కీలకంగా వ్యవహరించాడు. ఇక.. ఫైనల్ లోనూ ఇషాన్ ఆట అద్భుతం. అయితే.. ఫైనల్ కు ముందు ఇషాన్ చెల్లి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. అయినా.. దేశం కోసం బరిలో నిలిచాడు. ఈ విజయాన్ని తన సోదరికి అంకితం చేసాడు.టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శనతో టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన టీం ఇండియా 20 ఓవర్లలో 255 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ 159 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో టీం ఇండియా 96 పరుగుల తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. భారత్ భారీ స్కోరు సాధించటంలో ఇషాన్ కిషన్ పాత్ర కీలకం. అభిషేక్ అవుట్ అయిన తరువాత సంజూతో కలిసి స్కోరు బోర్డును బౌండరీలు.. సిక్సర్లతో పరిగెత్తించాడు.అయితే, అప్పటికే ఇషాన్ పుట్టెడు విషాదం లో ఉన్నాడు. ఈ విషయాన్ని మ్యాచ్ తరువాత బయట పెట్టాడు. తన జీవితంలో అత్యంత కష్టతర మైన క్షణాలలో ఒకదాన్ని పంచుకున్నాడు. ఫైనల్ మ్యాచ్ కు ముందే నా సోదరి చనిపోయింది. నేను ప్రపంచ కప్ గెలవాలని ఆమె కోరుకుంది. కానీ ఇప్పుడు ఆమె లేదు. ఈ ప్రపంచ కప్ ను ఆమెకు అంకితం చేస్తున్నానని ఇషాన్ కిషన్ ఆనంద క్షణాల మధ్య తన బాధను పంచుకున్నాడు.ఫైనల్ ముందు రోజున మార్చి 7న పశ్చిమ బెంగాల్‌లోని 27వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇషాన్ కిషన్ సోదరి వైష్ణవి సింగ్, ఆమె భర్త మరణించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఉన్న ఆ దంపతులకు ఆరు నెలల మూడు సంవత్సరాల వయస్సు గల ఇద్దరు చిన్న పిల్లలు అదృష్టవశాత్తూ సురక్షితంగా బయటపడ్డారు. ఈ వార్త తెలిసిన వెంటనే ఇషాన్ విషాదంలో మునిగిపోయాడు. ఆ సమయంలో హార్దిక్ పాండ్యా ఇచ్చిన ధైర్యం కారణంగా అతను మైదానంలోకి దిగాడు.జట్టు మంచి కోసం ఇషాన్ కిషన్ ఫైనల్ మ్యాచ్ ఆడాలని అప్పుడే డిసైడ్ అయ్యాడు. ఫైనల్ లో ఇషాన్ కిషన్ 25 బంతుల్లో 54 పరుగులు (4 ఫోర్లు, 4 సిక్సర్లు) చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఫీల్డ్‌లో మూడు అద్భుతమైన క్యాచ్‌లు పట్టి, టీమ్ ఇండియా ఛాంపియన్‌గా నిలవటంలో కీలకంగా మారాడు. "ఈ విజయాన్ని నా సోదరికి అంకితం చేస్తున్నాను. నా ఈ చారిత్రాత్మక క్షణాలను నేను చూడాలని ఆమె కోరుకుంది. కాబట్టి ఇషాన్ కిషన్ భావోద్వేగానికి గురై, 'ఈ ట్రోఫీని నా సోదరికి అంకితం చేస్తున్నానంటూ..ఇషాన్ ఉద్వేగానికి లోనయ్యాడు.

# ఈ ప్లాన్ వాళ్లదే..! అసలు విషయం చెప్పిన గంభీర్ ..!

టీ20 వరల్డ్ కప్ లో భారత్ చరిత్ర సృష్టించింది. అదే సమయంలో చరిత్రను తిరగరాసింది. స్వదేశంలో తొలిసారి టీ20 వరల్డ్ కప్ గెల్చుకోవడంతో చరిత్ర సృష్టించిన టీమిండియా.. మూడోసారి ఈ ఘనత సాధించి చరిత్రను తిరగరాసింది. దీంతో ఈ వరల్డ్ కప్ క్రెడిట్ పై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఈ విషయంలో టీమిండియా క్రికెటర్లతో పాటు కోచ్ లు కూడా రకరకాల విశ్లేషణలు, వ్యాఖ్యలు చేస్తున్నారు.ఇదే క్రమంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్ (స్త్రుఖ్ఘుఎ స్త్రుఎఎష్త్రఆతీ) కూడా తనదైన శైలిలో ట్వీట్ చేశాడు. వరల్డ్ కప్ ఫైనల్లో న్యూజీలాండ్ పై సాధించిన విజయం దేవుడి ప్లాన్ అంటూ పలువురు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందించిన టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ .. ఇది కేవలం దేవుడి ప్లాన్ మాత్రమే కాదని, 1.4 కోట్ల మంది భారతీయుల ప్లాన్ కూడా అని వెల్లడించాడు. అంతే కాదు జట్టులో ఇప్పుడు ప్రతీ ఒక్కరూ ఛాంపియన్ అని కూడా గంభీర్ స్పష్టం చేశాడు.ఈసారి వరల్డ్ కప్ లో టీమిండియా మ్యాచ్ గెలిచినప్పుడల్లా ఇది ఆ బౌలర్ వల్లే, ఈ బ్యాట్స్ మెన్ వల్లే అనే వ్యాఖ్యలు,విశ్లేషణలు వినిపించాయి. దీనిపై ఇప్పటికే పలుమార్లు ప్రెస్ మీట్లలో క్లారిటీ ఇచ్చిన గంభీర్.. ఇప్పుడు మరోసారి అందరి సమష్టి కృషి వల్ల భారత్ ఈ ఘనత సాధించగలిగిందని స్పష్టం చేశాడు. అందుకే జట్టులో ప్రతీ ఒక్కరూ ఛాంపియనే అనే వ్యాఖ్య చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ వరల్డ్ కప్ ట్రోఫీని ఇద్దరికి అంకితం చేస్తున్నట్లు మ్యాచ్ గెలిచాక గంభీర్ వ్యాఖ్యానించాడు. ఇందులో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తో పాటు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఛీఫ్ గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్ కూ అని వెల్లడించాడు.

# రెడ్ అవుట్ ఫిట్ లో చెమటలు పట్టిస్తున్న రాధిక!




ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి సోషల్ మీడియా సెలబ్రిటీలకు అతిపెద్ద ఫ్లాట్ ఫామ్ గా మారుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే కొంతమంది గ్లామర్ వలకబోస్తూ అందాలను షేర్ చేస్తుంటే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. అలాంటి వారిలో డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో కుర్రాళ్ల గుండెల్లో గుణపాలు దింపిన నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అందం , అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఈ ఒక్క సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ఇకపోతే ఈ ఒక్క సినిమా ఈమెను రాధికగా మార్చేసిందనే చెప్పాలి. బయట ఎక్కడ కనిపించినా సరే టిల్లు రాధిక అని పిలుస్తున్నారే తప్ప నేహా శెట్టి అని పిలిచేవారు చాలా తక్కువ అని చెప్పవచ్చు.ఇకపోతే ఈ మధ్య సోషల్ మీడియాలో మళ్ళీ దర్శనం ఇచ్చిన నేహా శెట్టి.. తాజాగా రెడ్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ప్రయత్నం చేసింది. తాజాగా రెడ్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారుతున్నాయి. అంతేకాదు ఉమెన్స్ డే సందర్భంగా నేహా శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని చెప్పవచ్చు. ఇక ఉమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. అంతేకాదు హ్యాపీ ఉమెన్స్ డే అని కొంతమంది కామెంట్లు చేస్తుంటే.. మరి కొంతమంది గార్జియస్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇంకొంతమంది ఈ విశ్వంలోనే అత్యంత అందమైన అమ్మాయి అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి అయితే చాలా రోజుల తర్వాత సోషల్ మీడియాలో దర్శనమిచ్చిన నేహా శెట్టి.. ఇలా రెడ్ అవుట్ ఫిట్ లో సందడి చేసి అభిమానులలో చెమటలు పట్టించింది.1997 డిసెంబర్ 5న మంగళూరులో జన్మించిన నేహా శెట్టి.. మోడల్ గా తన కెరీర్ ను మొదలుపెట్టింది. వాస్తవానికి తుళు మాట్లాడే హిందూ కుటుంబంలో జన్మించిన ఈమె.. బెంగళూరులో పెరిగింది. ఈమె తల్లి దంత వైద్యురాలు కాగా.. తండ్రి వ్యాపారవేత్త. ఈమెకు ఒక చెల్లెలు కూడా ఉన్నారు. తన కెరియర్ మోడలింగ్ తోనే ప్రారంభించిన ఈమె .. 2014లో మిస్ మంగళూరు అందాల పోటీలో టైటిల్ ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత సౌత్ ఇండియా 2015లో రన్నరప్ గా నిలిచిన ఈమె.. ఆ తర్వాత అటు కన్నడలో కూడా నటించింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన మెహబూబా సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించింది.ఇకపోతే ఈమెకు అంతకుముందు తెలుగు రాకపోయినా ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకొని మరీ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇక మెహబూబా సినిమా తర్వాత న్యూయార్క్ ఫిలిం అకాడమీలో నటన కోసం అభ్యసించడానికి ఇండస్ట్రీకి 6 నెలలు గ్యాప్ తీసుకున్న ఈమె.. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ సినిమాలో ఒక చిన్న పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. కానీ డీజే టిల్లులో నటించి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ఇక చివరిగా ద్యూడ్ సినిమాలో నటించింది ఈ ముద్దుగుమ్మ.

# సమ్మర్ వేళ హీట్ పుట్టిస్తున్న ప్రభాస్ బ్యూటీ!



సీజన్ కి తగ్గట్టుగా ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత క్రేజ్ దక్కించుకుంటున్నారు సెలబ్రిటీలు. ముఖ్యంగా అకౌంట్ ఉంటే చాలు తమ అందాలు ఆరబోస్తూ.. అటు దర్శక నిర్మాతల కంట్లో కూడా పడుతున్నారని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోయిన్స్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు . పైగా పబ్లిక్ ఈవెంట్లలో, సినిమా ఫంక్షన్లలో సందడి చేసిన ఈ ముద్దుగుమ్మలు. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా తమ ఇంస్టాగ్రామ్ ఖాతాల ద్వారా షేర్ చేస్తూ అభిమానులకు మంచి అందాల ట్రీట్ ఇస్తున్నారని చెప్పాలి.ఇదిలా ఉండగా తాజాగా ప్రభాస్ బ్యూటీగా పేరు దక్కించుకున్న రిద్ధీ కుమార్.. ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో మరింత వైరల్ గా మారుతున్నాయి. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన స్లీవ్ లెస్ లెహంగా ధరించిన ఈమె.. ముత్యాలతో అద్భుతంగా రూపొందించిన ఈ డ్రెస్. తన మేనిఛాయతో అందాలు ఒలకబోస్తూ ప్రేక్షకులను మరింత మెస్మరైజ్ చేస్తోంది. ముఖ్యంగా నెక్ ను గ్రీన్ కలర్ స్టోన్ చైన్ తో ఫుల్ ఫిల్ చేసింది. మొత్తానికైతే రిద్ధీ కుమార్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. తన అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ సమ్మర్ వేళ మరింత హీట్ పుట్టిస్తుంది అని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.ఇకపోతే తాజాగా నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఒక ఈవెంట్ కి హాజరైన ఈమె. అక్కడ వివిధ రంగాలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి అవార్డులు అందుకున్న మహిళలను కలిసినందుకు తాను ఎంతో గర్వంగా ఫీల్ అవుతున్నాను అంటూ క్యాప్షన్ గా రాసుకొచ్చింది. ఇక ప్రస్తుతం రిద్ధీ కుమార్ షేర్ చేసిన ఈ ఫోటోలు, ఇచ్చిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.మహారాష్ట్రలోని షిర్డి సమీపంలో ఉన్న కోపర్గావ్ ప్రాంతంలో ఒక సైనిక కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి భారత సైన్యంలో అధికారి కాగా, ఈమె పూణేలోని ఫెర్గ్యూసన్ కళాశాల నుండి తత్వశాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ అందుకుంది. సినిమాలోకి రాకముందు మోడల్ గా పనిచేసిన ఈమె.. పలు ఫ్యాషన్ షోలు , ప్రాంతీయ అందాల పోటీల్లో పాల్గొనింది. 2018లో రాజ్ తరుణ్ సరసన లవర్ అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఆ తర్వాత విరాజ్ అశ్విని సరసన అనగనగా ఓ ప్రేమ కథలో కనిపించింది.ఇకపోతే ప్రసిద్ధ క్యాడ్బరీ డైరీ మిల్క్ యాడ్ లో కూడా కనిపించిన రిద్ధీ ఇటీవల ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ది రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా నటించి ఆకట్టుకుంది. ఇందులో రిద్ధీ తో పాటు నిధి అగర్వాల్ , మాళవిక మోహనన్ కూడా నటించిన విషయం తెలిసిందే. అటు టెలివిజన్ సిరీస్ లలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది రిద్ధీ కుమార్.

# జోరు పెంచిన నయనతార.. మరో క్రేజీ హీరోతో ఛాన్స్!



ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉంటే ఇండస్ట్రీని దశాబ్దాల పాటు ఏలేయొచ్చు అని నిరూపిస్తున్న అతి కొద్ది మంది హీరోయిన్స్ లో నయనతార ప్రథమ స్థానంలో నిలుస్తుంది. సౌత్ లేడీ సూపర్ స్టార్ గా పేరు దక్కించుకున్న ఈమె తమిళ్, మలయాళం, తెలుగు , హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఒకవైపు హీరోయిన్ పాత్రలతో మరొకవైపు ఆధ్యాత్మిక పాత్రలతో మెరిసిన నయనతార.. అటు యాక్షన్ పెర్ఫార్మెన్స్ తో కూడా అదరగొడుతున్న విషయం తెలిసిందే. ఒకవైపు హీరోయిన్గా మరొకవైపు నిర్మాతగా కూడా అడుగులు వేస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు సీనియర్ స్టార్ హీరోలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.విషయంలోకి వెళ్తే .. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. సరోగసి ద్వారా ఇద్దరు మగ కవల పిల్లలకు జన్మనిచ్చింది. వివాహం తర్వాత ఈమె జోరు మరింత పెరిగిందనే చెప్పాలి. ఇందులో భాగంగానే .. 2023లో షారుక్ ఖాన్ తో కలిసి 'జవాన్' సినిమా చేసి ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. అటు బాలీవుడ్ లో కూడా తన మార్కెట్ ను పెంచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా చేసి ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అంతేకాదు తాను పెట్టుకున్న కండిషన్స్ అన్నింటిని కూడా పక్కన పెట్టి మరీ ఈ సినిమాను ప్రమోట్ చేసి వార్తల్లో నిలిచింది నయనతార.అయితే అలాంటి ఈమె ఇప్పుడు మరో క్రేజీ హీరో సరసన నటించే అవకాశాన్ని అందుకున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఆయన ఎవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరో, కండల వీరుడు సల్మాన్ ఖాన్. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఒక బడా ప్రాజెక్టులో నయనతార అవకాశం అందుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనిపై త్వరలోనే అటు చిత్ర బృందం నుండి లేదా ఇటు నయనతార నుండి అధికారిక అనౌన్స్మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏది ఏమైనా వయసు పెరుగుతున్నా కూడా నయనతార క్రేజ్ ఏమాత్రం తగ్గట్లేదు.. లేడీ సూపర్ స్టార్ అనే ట్యాగ్ కి తగ్గట్లుగానే స్టార్ హీరోల సినిమాలలో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. ఇక ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిన నయనతార ప్రతిభతో పాటు అదృష్టాన్ని కూడా మూటగట్టుకొని ఇండస్ట్రీలో స్టార్ హీరోలతో సమానంగా దూసుకుపోతూ ఉండడం విశేషం.ఇక నయనతార ప్రస్తుత సినిమాల విషయానికొస్తే.. ఒకవైపు స్టార్ హీరోల సినిమాలలో హీరోయిన్ గానే కాకుండా.. మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది. అందులో భాగంగానే గతంలో వచ్చిన మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా వస్తున్న మూకుత్తి అమ్మన్ 2లో నటిస్తోంది. ఈ చిత్రానికి ప్రముఖ స్టార్ డైరెక్టర్ సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వరల్డ్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా అవకాశం అందుకుంది . కన్నడ హీరో యష్ లీడ్రోల్ పోషిస్తున్న ఈ సినిమాలో ఆయనకు సోదరి పాత్రలో యాక్షన్ పర్ఫామెన్స్ తో అదరగొట్టడానికి సిద్ధమయ్యింది నయనతార. అలాగే బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో వస్తున్న ఎన్బికె 111 సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ఏదిఏమైనా అటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఇటు హీరోయిన్ మరొకవైపు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అలరిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM